విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సామాన్యులకు అందుబాటులో ఆర్టీసీ : జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట,కిర్లంపూడి : సామాన్యులకు ఆర్టీసి బస్సులు అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశ్యంతో రింగు రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సును పునరుద్ధరించడం జరిగిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఏలేశ్వరం డిపో నుండి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసి కిర్లంపూడి మండలం సోమవరం, జగ్గంపేట మండలం ఇర్రిపాక, నరేంద్రపట్నం, గొల్లలగుంట మీదుగా జగ్గంపేట, కాకినాడ వరకు వెళ్ళే సర్వీసును పునరుద్ధరించారు. ఆ బస్సుకు ఎమ్మెల్యే నెహ్రూ సోమవరం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సంధర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ప్రతి సామాన్యుడికి ట్రాన్స్‌పోర్టు అందుబాటులోకి తేవాలన్న ఆలోచనతో గత తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించామని, ఇదే బస్సు ఈ రూట్ లో తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు బస్సులను రద్దు చేయడంతో సామాన్యుల ప్రయాణాలకు ఇబ్బంది గురవుతున్నారన్న ఉద్దేశంతో మళ్లీ సర్వీస్ పునర్దించామన్నారు. ప్రయాణికులు బస్సులు ఎక్కే పరిస్థితిని బట్టి ఎన్ని ట్రిప్పులైనా తిప్పేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం బస్ డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, టిడిపి నాయకులు తోట గాంధీ, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, జంపన వెంకట సీతారామచంద్ర వర్మ, పాతం శెట్టి మురళీకృష్ణ, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, బోదిరెడ్ల సుబ్బారావు సూతి శ్రీను, కంచి మణి బాబు, వేగి రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, పేపకాయల బుజ్జి, కె వీర్రాజు, కంచి కృష్ణ, రింగ్ రోడ్డు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

హోదానిచ్చి పార్టీకి సేవ చేసుకునే అవకాశం కల్పించండి : చంద్రబాబును కోరిన ఏసుదాసు

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల నాయకుడిగా పనిచేస్తున్న తనకు రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పదవిని ఇస్తే పార్టీకి పనిచేసి సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని సీఎం చంద్రబాబును టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు కోరారు. ఇంతకాలం పార్టీకి పని చేసిన తాను ఈ హెూదా గనుక కల్పిస్తే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు తిరిగి మెరుగైన సేవలు చేసుకునే అవకాశం కలుగుతుందని చంద్రబాబుతో దాసు చెప్పారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును దాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాసు చంద్రబాబుతో మాట్లాడుతూ రాష్ట్రంలో బలమైన కాపు సామాజిక వర్గానికి తాను ఒక బలమైన నాయకుడిగా ఉండి టీడీపీ గెలుపు కోసం సుమారు 47 అసెంబ్లీ, 10 పార్లమెంట్ నియోజకవర్గంలలో సభలు, సమావేశాలు నిర్వహించి కాపు ఐదు ఉప కులాల్లో ఐక్యతను పెంచి సమన్వయంతో అందరిని తెలుగుదేశం పార్టీకి పనిచేసేలా చేయడంలో సఫలీకృతులైనట్లు చెప్పారు. తనకు కాపు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని లేని పక్షంలో అదే స్థాయిలో రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్గా ప్రకటించాలని సూచించారు. తాను ఇప్పటివరకు ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షుడిగాను, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ గాను వ్యవహరిస్తున్నట్లు చంద్రబాబుకు దాసు చెప్పారు. కాకినాడ జిల్లాలో సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ వంటి వారు తనకు అండగా ఉన్నారని వారు తనకు మద్దతిస్తారని కూడా చెప్పారు. జనసేన, బీజేపీలలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా తనకు కాపు కార్పొరేషన్ చైర్మన్ లేదా రాష్ట్ర స్థాయిలో చైర్మన్ పదవి ఇచ్చే సంతోషపడే వాళ్ళు చాలామంది ఉన్నారని చెప్పారు. రాజమహేంద్రవరం ఫొటో -5

విద్యార్థులకు ఇంటర్ దశ చాలా కీలకం

ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : జూనియర్ కళాశాల దశలో ఉన్న విద్యార్థులకు జీవితంలో ఇది చాలా కీలకమైన సమయమని టీనేజ్‌లో ఉన్న విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే నల్లమిల్లి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వంపై ఉందని చెప్పారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వంలో నారా లోకేష్ మానవ వనరుల అభివృద్ధి శాఖ కోరుకుని మంత్రిగా రావడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.ఒక చదువు పట్లే కాకుండా క్రీడలు వంటి వాటి పై కూడా విద్యార్థులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రిన్సిపల్ సైకిల్ స్టాండ్ గురించి చెప్పడం జరిగిందని అది పెద్ద విషయం కాదని ఆ సమస్య పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా డి తిప్పే నాయక్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, డీఎల్డీవోలు పి నారాయణ మూర్తిలతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ పరిష్కారించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అర్జీల పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షించడం జరుగుతుందని డీఆర్వో తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో "విశాలాంధ్ర" సంచార బుక్‌స్టాల్

విశాలాంధ్ర - కాకినాడ : రామచంద్రపురం మెయిన్ రోడ్‌లోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ దగ్గర విశాలాంధ్ర సంచార బుక్ స్టాల్ సోమవారం నిర్వహించారు. ఈ బుక్ స్టాల్‌ను ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా కెసి సత్యలత, వైస్ ప్రిన్సిపాల్ వై పద్మజ, ఐ.ఎ.ఎల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సీనియర్ న్యాయవాది వి గోపాల్ రావు ప్రారంభించారు. ఈ బుక్‌స్టాల్ రామచంద్రపురంలో తొమ్మిదవ తేదీ వరకు ఉంటుంది. ఈ బుక్ స్టాల్‌లో చరిత్ర, తెలుగు సాహిత్యం, బాల సాహిత్యం, ఆధ్యాత్మికత, సైన్స్ అండ్ టెక్నాలజీ, వివిధ రంగాల ప్రముఖుల జీవిత చరిత్రలు, ప్రముఖ పుస్తక ప్రచార సంస్థలు ఎమ్మెస్కో, పెంగ్విన్, రిమ్, గీతా ప్రెస్, భూమి బుక్ ట్రస్ట్ తదితర ఆంగ్ల తెలుగు ప్రచారణ సంస్థల పుస్తకాలు ఉన్నట్లు తెలిపారు. కొన్నవారికి అన్ని పుస్తకాలపై 10% తగ్గించబడును. ఈ వివరాలన్నీ ఈ బుక్ స్టాల్ ఇంచార్జ్ రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ అధ్యాపకులు జనవిజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి జె ఈశ్వరరావు, ప్రజా నాట్యమండలి కార్యదర్శి ఎం ప్రేమనందం, పి రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించిన కమిషనర్ భావన

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కమిషనర్ నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి 15 మంది ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన వినతులను స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పరిష్కారమైన సమస్యలకు సంబంధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాలన్నారు. ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరిం టెండెంట్ ఇంజనీర్ సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, మేనేజర్ కర్రి సత్య నారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, డీఈలు,ఏఈలు,సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో నిర్వహిస్తాం : జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్ర ప్రభుత్వం నియోజవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు ప్రతి సోమవారం ఇక్కడ దాతల సహకారంతో నిర్వహిస్తామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. జగ్గంపేట మండలం జె. కొత్తూరుకు చెందిన పాత్రికేయులు, కేబుల్ యూనియన్ రాష్ట్ర నాయకులు అడపా వెంకట్రావు సహాయంతో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లను రద్దు చేసిందని, దానికి నిరసనగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ అన్నా క్యాంటీన్లు నిర్వహించాలని అప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో అండగా ఆదేశించారన్నారు. అప్పటి నుండి నాయకులు సహకారంతో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు రాష్ట్రంలో ప్రారంభంకానున్నాయని, అయితే ఇక్కడ ప్రారంభించే వరకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతలు సహకారంతో కొనసాగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దాతలు వెంకట్రావు కుమార్తెలు భావన, కృష్ణప్రియ అల్లుళ్ళు కేబుల్ రంగా, ఇంజనీర్ నారాయణరావు, టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు ఎల్ఈసి కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలం పిల్లవరం పంచాయతీకి చెందిన కౌలు రైతులకు ఎల్ఇసి కార్డులు పంపిణీ చేసిన ధూళిపూడి వెంకటరమణ(బాబి) తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పరిధిలోని సుమారు 700 మంది కౌలు రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది అజయ్, సుధ, ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపూడి బాబి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులు అందరికీ అన్ని రకాలుగా సహకరిస్తుందని, గత నెలలో కురిసిన వర్షాలకు ఆకుమడులు పాడైపోయిన కారణంగా రైతులు అందరికీ 80% సబ్సిడీతో విత్తనాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేంద్ర ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, చిట్టూరి నాగేశ్వరరావు, పంపన రామకృష్ణ, వెంటపల్లి బుజ్జి, ఉండ్రు శ్రీనివాసరావు, నిమ్మకాయల మూర్తి, విఆర్ఓలు శ్రీను, ప్రకాష్ పాల్గొన్నారు.

విరవలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - పిఠాపురం : మండలంలో విరవ గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఏ హరి రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు ఆరోగ్యవంతమైన పంటను పండించాలన్నారు. మిత్ర పురుగులను కాపాడుకోవాలని, ప్రతి రోజు పొలంలో పరిసరాలను విశ్లేషణ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌సిడిడిఏ హరి, డిఆర్‌సిఎడి ఎ మాధవి, పిఠాపురం ఏడిఏ పి స్వాతి, ఎంఏఓ ఏ అచ్చుతరావు, సర్పంచ్ నడి గట్ల చింతలరావు, ఎంపీటీసీ అయ్యన్న, జనసేన కార్యకర్తలు వీరబాబు, నాగేశ్వరరావు, అయ్యారాజు, రైతులు పాల్గొన్నారు.

సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - అమలాపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అర్జీ దారులు సంతృప్తి చెందేలా సమస్యలకు నాణ్య మైన పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశానికి హాజరు అయ్యారు. జాయింట్ కలెక్టర్ నిషాంతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇతర జిల్లా అధికారులతో కలిసి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, పిడి ఐసీడీఎస్ ఝాన్సీ రాణి, డిఎం సివిల్ సప్లై ఎల్లారావు, సమగ్ర శిక్ష డిప్యూటీ కలెక్టర్ ఏ మధు సూదన్‌రావుతో కలిసి పిర్యాదుదారుల నుంచి అర్జీ లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను ప్రాధాన్యతగా ఎప్పటికప్పుడూ బాధ్యతాయుతంగా పరిష్కరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా మండల, డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. నిర్దిష్ట గడువులోగా అర్జీదారుడు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వర్, డిఆర్‌డి ఏపిడి డాక్టర్ శివ శంకర ప్రసాద్, డ్వామా పీడీ మధుసూధన్ డియంహెచ్ఓ దుర్గారావు దొర, డీఈఓ కమలకుమారి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

కలెక్టరేట్ ముందు వ్యవసాయ కూలీల ధర్నా

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో మే19 తర్వాత ఉపాధి బకాయి వేతనాలు విడుదల కాకుండా కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ బకాయిలు తక్షణం విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సుమారు 350 మంది ఉపాధి కూలీలు కూలి బకాయిలన్న ఇవ్వండి, తిండి అయినా పెట్టండి అని నినాదాలు చేస్తూ ఖాళీ ప్లేట్లతో ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ ధర్నాకి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు(ఐవి) మాట్లాడుతూ జిల్లాలో సుమారు 72 కోట్ల రూపాయలు కూలీలకు ఇవ్వాల్సిన బకాయి వేతనాలు ఉన్నాయని, తక్షణం వాటిని విడుదల చేసి కూలీలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అంశాల మీద శ్వేతపత్రాన్ని విడుదల చేస్తుందని మీరు అప్పు చేస్తారో లేదా తప్పే చేస్తారో కూలీల ఆకలి బాధలు తక్షణం తీర్చే విధంగా నిధులను తక్షణం విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు నెలలుగా చేసిన పనులకు వేతనాలు ఇవ్వకుండా ఉపాధి కూలీలను పస్తువులు పాలు చేస్తున్నారని ఈ మూడు నెలల కాలంలో అనేక దఫాలు ప్రభుత్వానికి నివేదికలు వినతి పత్రాలు అందించామని కానీ ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా చలించడం లేదని కూలీల ఆకలి బాధలు అర్థం చేసుకోవడం లేదని, తక్షణం ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఒక వారం రోజుల్లో కనుక బకాయి వేతనాలకు విడుదల చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని నిర్బంధిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు. సుమారు 350 మంది కూలీలు తమకు వేతనాలైనా ఇవ్వండి లేదా మాకు తిండి అయిన పెట్టండి అని చెప్పి కాళీ ప్లేట్లతో కలెక్టర్ కార్యాలయం ముందు అర్థించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని తక్షణం బకాయి వేతనాలు విడు దల చేయడంతో పాటు 200 రోజులు పనులు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని కేరళ మాదిరిగా కూలీ వేతనాలు చెల్లించాలని రాజకీయ వేధింపులతో మేట్లను తొలగిస్తే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేబుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పోలమూరు శ్రీనివాస రావు, తాడి శ్రీరామ్మూర్తి, ఇసుపట్ల మంగాదేవి, ఎం రాజేశ్వరి, పెట్ట ఆనందరావు, రాయుడు వెర్రమ్మ, మంగా లక్ష్మి, గుత్తుల సత్యవతి పాల్గొన్నారు.

మణికుమార్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - రాజానగరం : తమ ఆర్మీ సైన్యం ద్వారా నిస్వార్థంగా సేవలు చేస్తూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం అం దించి ప్రాణాలు నిలబెడుతున్న మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ సేవలు అభినందనీయమనీ యువతరం సేవ సమితి యువ కిషోర్ ఫౌండర్ అన్నారు. మండలంలోని కోండగుంటూరు గ్రామానికి చెందిన సామాజిక స్వచ్చంద సంస్థ, మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ చేస్తున్న సేవలను గుర్తించిన యువతరం సేవ సమితి యువ కిషోర్ ఫౌండర్ శ్రీకాళహస్తిలో ఈ నెల 4వ తేదీన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి మెమోంటో అంద జేశారు. దీనిలో భాగంగా పలువురు మాట్లాడుతూ 36 సార్లు రక్తం ఇవ్వడంతో పాటు 5300 మందికి రక్తం అందించిన ఘనత మణికి దక్కిందన్నారు. ఈ సందర్భంగా మాణికుమార్ మాట్లాడుతూ యువతరం సంస్థ వారికి ధన్యవాదములు తెలిపారు.

ఏలేశ్వరం నూతన ఎస్సైగా రామలింగేశ్వరరావు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్‌గా రామలింగేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎస్సైగా పనిచేస్తున్న సతీష్ కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వెళ్లారు. రామలింగేశ్వరరావు గతంలో తుని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసి ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు.

జడ్పీ హైస్కూల్లో ఒలింపిక్ ర్యాలీ

విశాలాంధ్ర : రాజమహేంద్రవరం రూరల్ : పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచడానికి ఒలింపిక్ ర్యాలీ నిర్వహించినట్టు జిల్లా క్రీడా సాధికారిక అధికారి డి ఎమ్ ఎమ్ శేషగిరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలికొన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో క్రీడా అధికారులు బాస్కెట్ బాల్ కోచ్ ఎమ్. మోహన్ దాస్, యోగా కోచ్ బీవిజీ నాగేంద్ర, ప్రధానోపాధ్యాయులు ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ, ఒలింపిక్ క్రీడలలో భారతదేశం తరపున పాల్గొన్న క్రీడాకారులకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించడం, విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచడానికి ఈర్యాలీలు నిర్వహించామని తెలిపారు. క్రీడలతో మానసిక దృఢత్వం, పోటీతత్వం పెరుగుతుందని బాస్కెట్ బాల్ కోచ్ మోహన్ దాస్ తెలిపారు.

ఎరువులతో పంటకు ఆరోగ్యం

- నీట మునిగిన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : నీట మునిగిన వరి పంటలల్లో నీటిని బయటకు తోడేయడంతో పాటు కొద్దిపాటి ఎరువులను వేయడం ద్వారా మొక్కలు ఆరోగ్యంగా పెరిగి పంట త్వరగా కోలుకుంటుందనీ ఏరువాక కేంద్రం తూర్పు గోదావరి జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. నియోజకవర్గంలోని కోరుకొండ మండల పరిధిలోని మునగాల,నాగంపల్లి,శ్రీరంగపట్నం తదితర గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను సోమవారం పరిశీలించారు. దీనిలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మునిగిన పొలాలలో, పాక్షికంగా మునిగన వరిలో నీరు బయటకు పోయిన పక్షంలో ఎకరా వరికి యూరియా 25 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పోటాష్ 20 కిలోలు వేసుకొంటే, పంట త్వరగా కోలుకుంటుందన్నారు.అలాగే తెగుళ్ళు వ్యాప్తి చెంద కుండా కార్బండజిమ్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. పంట పూర్తిగా దెబ్బ తిన్న పక్షంలో, స్వల్ప కాలిక రకాలయిన ఎంటియు 1153, ఎంటియు 1156 వంటి రకాలను నేరుగా వెదజల్లిగాని లేక నారుపెంచి నాట్లు వేసుకోవడం చేయాలన్నారు. మెరకల్లో సామూహికంగా కమ్యూనిటీ నారు మళ్ళూ వేసుకొని, సరిపడా నారు పెంచుకోవడం ద్వారా, సీజను నష్టపోకుండా చేసు కోవచ్చన్నారు.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారిణి ఎ.గౌరీదేవి, విఎఎలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో 150 అర్జీలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి 150 అర్జీ లను స్వీకరించామని ఇన్చార్జి జెసి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలియ చేశారు. సోమవారం పిజీఆర్ఎస్‌లో కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణా నాయక్, టూరిజం ఆర్‌డివి. స్వామి నాయుడు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టీ. రాధిక అర్జీ లను స్వీకరించారు. 139 ఆన్‌లైన్‌లో, 11 అర్జీలు ఆఫ్‌లైన్‌లో నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో శ్రీనివాస విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అద్భుత ప్రతిభ కనబరి చారు. కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీ జితారా బై ఫ్రెషర్ బాట్‌కు చెందిన నిపు ణుల బృందం హెచ్ఆర్ మేనేజర్ కృష్ణ తేజ, శ్రావణ్ బృందం పర్యటించి విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యం పరీక్షించి సాకేతిక అంశం ములయందు పరిజ్ఞానాన్ని పరీక్షించి అందునా విశేష ప్రావీణ్యం కనబర్చిన 10మంది విద్యార్థులకు నియామక పత్రాలను అందచేశారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు సంవత్సరానికి ఐదు లక్షల ప్యాకే జిని ప్రకటించారు. విజేతలుగా నిలిచిన 10 మంది విద్యార్ధిని, విద్యార్థుల కళాశాల సెక్రటరీ కర స్పాండెంట్ డివి ఎస్ఎస్ వర్మ, అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాలకవర్గ సభ్యులు సందీప్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ శ్రీనివాస కుమార్, విద్యశాఖాధిపతి జయలక్ష్మి, ఐ క్యూ ఏసిబి రత్నరాజు టీపీవో అరుణ్‌కుమార్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ పోయినవి

కె. సతీష్ కుమార్ అను నేను మోహన్ డిగ్రీ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా చేయుచున్నాను. కొన్ని రోజుల క్రితం ఆఫీసు నర్దుతుండగా ఒక ఒరిజినల్ ఫైల్ కనిపించలేదు. అందులో **11మంది** విద్యార్థుల సర్టిఫికేట్‌లు ఉన్నాయి. ఆఫీసు నలుమూలలా, చుట్టుప్రక్కల అన్ని ప్రాంతాలలో వెతికాము. అయినా కనిపించలేదు. ఈ ఫైల్ ఎవరికైనా కనిపించినా, దొరికినా ఈ క్రింది అడ్రసుకు అందచేయవలసినదిగా కోరుచున్నాను.

కె. సతీష్ కుమార్,
సర్పవరం. సెల్: **9948598243**

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5, టి.బి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మేము తెలియజేయునదేమనగా క్రింద కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిస్టరు నోటీస్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

తూర్పు గోదావరి పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచి, డోర్ నెం. 21-1-1, మొదటి అంతస్తు, తుమ్మలవ, దేవీచౌక్, కోర్లంపేట, రాజమండ్రి, తూ.గో. జిల్లా, ఏ.పి. పిన్: **533 101. ఫోన్: 0883-2475827. తేది: 16-08-2024, ఉదయం 9:30 గంటలకు.**

అమలాపురం: 5077 5109 5110 5113 5114 5130 5134 5143 5144 5157 5158 5160 5164 5166 5178 5206 5225 5226 5227 5232 5233 5249 5391 5439 5465 5470 5536. **గొల్లప్రోలు:** 5935 10120 10121 10123 10125 10126 10138 10147 10150 10157 10160 10176 10180 10183 10186 10209 10221 10227 10236 10246 10251 10258 10282 10290 10298 10311 10317 10326 10338 10346 10348 10360 10362 10389 10399 10400 10817 10879 10911 10913 10914 10915 10916 10946 10974 10983 10992 11002 11007 11327 11368 11417 11452. **కాకినాడ:** 4668 4835 5689 5762 5806 5807 6039 6070. **పెద్దాపురం:** 2598 2675 2676 2680 2748 2780 2802 3240. **ముమ్మిడివరం:** 13322 13324 13325 13336 13340 13346 13351 13354 13387 13392 13395 13396 13397 13400 13401 13408 13423 13485 13486 13495 13499 13522 13523 13526 13530 13537 13552 13555 13570 13571 13580 13582 13587 13826 13887 13910 13924 13932 13987 14007 14009 14045. **పాలకొల్లు:** 6915 7011 7273 7275 7291. **రాజమండ్రి:** 9914 9924 9925 9949 9950 9952 10062 10079 10081 10098 10105 10170 10217 10223 10241 10262 10274 10275 10287 10309 10310 10854 11136 11271. **తుని:** 13729 13737 13981 14004 14012 14019 14026 14052 14084 14091 14127 14128 14131 14134 14138 14178 14186 14197 14216 14223 14231 14261 14283 14292 14314 14336 15019 15563. **యానాం:** 5704 5712 5716 5723 5724 5727 5786 5787 5790 5794 5865.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరున్నైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వాపస్సు ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, పే రిసీప్ట్స్ ఫ్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్టులో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారం వేలం వేయుటకు, వేలం విషయమన్నా ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చుటకు మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక ఎనిమిది రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెనీ వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **15-08-2024**వ తేదీ లోపు సంప్రదించవలెను. ఫోన్ : **0866-2435456**

తేది: 06-08-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

విశాలాంధ్ర

బాల్య వివాహాలు అరికట్టాలి

విశాలాంధ్ర - గణపవరం: బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని బాల్యవివాహాలు చేయడం చట్ట రిత్య నేరమని ఐసిడిఎస్ గణపవరం మండలం ఏ గోపవరం సెక్టర్ సూపర్వైజర్ గుమ్మడి చంద్రావతి అన్నారు. సోమవారం గణప వరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో అవగాహన సదస్సు జరిగింది మిషన్ శక్తి 100 రోజులు కార్యక్రమం జరిగింది. సూపర్వైజర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకుండా బాల్య వివాహాలు చేస్తే వరుడుకు ఏడు సంవత్సరాలు

తల్లితండ్రులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని వారు అన్నారు. కొత్తగా మూడు న్యాయ చట్టాలు అమలు కానున్నాయని భారతీయ న్యాయ సాహిత్య 2023 మైనర్ బాలికలపై అత్యా చార చట్టం ఉద్యోగం చేసే మహిళల వేధింపులు చట్టం బాలికల వివాహం చట్టం 2006 సంవత్సరంలో కొన్ని చట్టాలు అమలు ఉన్నాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు ఆయాలు ఏఎన్ఎంలు ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

48వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 48 రోజుకు చేరింది. ఈరోజు అన్నదాతగా మాజీ మండల ఉపాధ్యక్షులు మహమ్మద్ రహీం కుమారుడు మహమ్మద్ రోషన్ బాబు వారి సహాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కైకలూరు నియోజక వర్గం జనసేన కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పులా రాజి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 48రోజుకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని దాతలు మరొక్క సారి అభినందిస్తున్నామని ఈరోజ మహమ్మద్ రహీం కుమారుడు మహమ్మద్ రోషన్ బాబు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అధికారంగా ప్రారంభించేంతవరకు ఇలా దాతల సహాయంతో నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమలో జనసేన పార్టీ అధ్యక్షుడు ఏ.ఎన్ బాబు,బోయిన శ్రీనివాస్,ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ,తులసి పూర్ణ,అద్దంకి రమేష్ రాజు, బొక్క వెంకట్రావు, రామాయణం కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాదాత పితాని సూర్యనారాయణ కన్నుమూత

విశాలాంధ్ర - పోదూరు : విద్యాదాత, పెనుగొండ ఎస్‌వికెపి కళాశాల చైర్మన్ పితాని సూర్యనారాయణ(76) ఆదివారం రాత్రి కొమ్ముచిక్కాలలో కన్ను మూసారు. ఈయన మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణకు సోదరుడు. పితాని సూర్యనారా యణకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, వైసీపీ నాయకులు గుబ్బల తమ్మయ్య తదితరులు సూర్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం వ్యక్తం చేశారు.

జనసేన సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : జనసైనికులు వీర మహిళలు సంక్షేమమే ధ్యేయంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ మణు గు రవి కుమార్ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, ప్రమాదం వలన ఆసుపత్రి పాలైతే 50 వేల రూపాయలు కొరకు మెడికల్ పాలసీ ఉంటుందని అన్నారు. అంతేగాక పార్టీతో అనుసంధానం తో పాటు పార్టీ ఏర్పాటు చేసే కమిటీలలో అవకాశాలు ఉంటాయని తెలిపారు .మండల ,జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షలు పైనే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆయన అన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు డైజీ ప్లేయర్లు పంపిణీ

విశాలాంధ్ర - ఏలూరు: విభిన్న ప్రతిభావంతులైన ఇద్దరు విద్యార్థినీ, విద్యార్థులకు డిఆర్ఓ డి. పుష్పమణి డైజీ ప్లేయర్ లను అందించారు. చింతంపల్లికి చెందిన కుమారి జరపాల నాగలక్ష్మి ఏలూరులోని కొత్తదిబ్బ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఇంటర్మీ డియట్ విద్య నభ్యసిస్తున్నది. సీతానగరంనకు చెందిన జరపాల కుమార్

నాయక్ ఏలూరులోని కొత్తదిబ్బ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఇంటర్మీడియట్ విద్య నభ్యసిస్తున్నాడు.తమకు డైజీ ప్లేయర్.లు మంజూరుచేయవల సిందిగా గతంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సదరు విద్యార్థినీ, విద్యార్థులు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరియున్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం సదరు ఇద్దరు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినులకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డైజీ ప్లేయర్.లను జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి , ఎస్డీసీ ఎం. ముక్కంటి, విభిన్నప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాకడ మణి, ప్రభృతులు పాల్గొన్నారు.

డాక్టర్ దివ్యకు డాక్టరేట్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్.దివ్యకు పాండిచ్చేరి యూనివర్సిటీ కంప్యూ టర్ సైన్స్ ఇంజనీరింగ్ లో పీహెచ్డీ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ యాజమాన్యం తరఫున డాక్టర్ దివ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్ దివ్య మాట్లాడుతూ " యాన్ ఇంటిగ్రేటెడ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఎస్ డి ఎన్ కంట్రోల్ మోడలింగ్ ఫర్ ది ఇంటర్నెట్ వెహికల్స్" అనే అంశంపై పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సెల్వరాజ్ కందస్వామి పర్యవేక్షణలో తాను చేసిన పరిశోధనకుగాను యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు సిఎస్సి హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్లో మైక్ సెట్‌కు సహాయం

విశాలాంధ్ర-కామవరపుకోట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ కోసం 16 వేల రూపాయలు అందజేశారు. సొసైటీ మాజీ కార్యదర్శి తమ్మిశెట్టి సత్యనారాయణ వారి కుమారులు లాయర్ పణి దీప్, వైద్యులు లక్ష్మయ్య, ఆయుష్ మెడికల్ అధినేత శ్రీమంత్ కలసి నగదును పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి గస్ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన, పండుగ, ఆట, పాటలు, సందేశాలు అందించే సమయంలో ఉపయోగపడాలనే ఉద్దేశంతో మైక్ సెట్ బహుకరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూసం రమేష్, డి రాజు, వీరమల్ల మధు, తమ్మిశెట్టి లక్ష్మయ్య, పెండ్యాల శ్రీమంత్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన శిశువుకు ముర్రుపాలు దివ్య ఔషధం

విశాలాంధ్ర - పెనుమంట్ర: పుట్టిన శిశువుకు వెంటనే ముర్రుపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంచే దివ్య ఔషధం అవుతుందని పెనుమంట్ర ప్రాజెక్టు సిడిపివో కె. కృష్ణకుమారి అన్నారు. మండలంలోని మార్టేరులో గ్రామ సర్పంచ్ మట్టా కుమారి అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు తమ వద్ద రాత్రి వేళల్లో బిడ్డలను దగ్గరగా ఉంచుకోవాలన్నారు. తల్లి శిశువుకు తరచుగా చనుపాలు ఇవ్వాలన్నారు. తల్లి రాత్రి సమయంలో క్రమ పద్ధతిలో శిశువులకు తల్లిపాలు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అందించే పోషకాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్టేరు సెక్టార్ సూపర్వైజర్ పోచమ్మ, స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : చంటి బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా వారికి సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అంగన్వాడి సూపర్వైజర్ నయోమి రాణి పేర్కొన్నారు. మండలంలో రేపల్లివాడ గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నయోమి రాణి మాట్లాడుతూ తల్లిపాలు చంటి బిడ్డలకు ఇవ్వడం వలన రోగ నిరోధక వ్యవస్థ మెరుగుపడుతుందని, సరైన పోషక ఆహారం అందుతుందని , తల్లిపాలు బిడ్డకు సులువుగా జీర్ణం అవుతాయని, బిడ్డలకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా తల్లికి క్యాన్సర్ వ్యాధులు రాకుండా ఉంటాయని,తల్లిపాలు ఖర్చు లేనివని, బ్రెస్ట్ మిల్క్, బెస్ట్ మిల్క్ అనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శ్రీలత, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీలు

విశాలాంధ్ర -తణుకు : పశ్చిమగోదావరి జిల్లా యోగా అసోసియేషన్ వారు ఆదివారం గనకంలో నిర్వహించిన యోగ పోటీలలో ఎస్ కే ఎస్ డి

విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచి గెలుపొందారు.8-10 వయస్సు కేటగిరిలో బాలికల విభాగం భాగంలో మొదటి స్థానం టి సాయి మోక్షిత, మూడవ స్థానం భవిష్య, బాలుర విభాగంలో మొదటి స్థానం పి సూర్య, మూడో స్థానం బి భార్గవి విష్ణువర్ధన్, 10-12 వయసు కేటగిరిలో బాలికలు విభాగంలో రెండవ స్థానం జి రవళి,12-14 వయస్సు కేటగిరి బాలురు విభాగంలో 3 వ స్థానం ఎస్ సి ఎస్ ఎస్ కుమార్, 18-21 వయస్సు బాలికల విభాగంలో రెండవ స్థానం వి శ్రావణి, మూడవ స్థానం బి. భవాని ప్రసన్న,నాల్గవ స్థానం జె. కృతిక, ఎ. సౌమ్య నాగవల్లి, 21-25 వయస్సు కేటగిరిలో బాలికల విభాగంలో రెండవ స్థానం,బి. నాగలక్ష్మి దుర్గ,నల్గవ స్థానం ఎం. విద్యాసాయి తదితరులు గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రెటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, వివేకానంద గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ రీనా సాయి కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ, యోగా కోచ్ జి. అన్నపూర్ణ తదితరులు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - కైకలూరు : పేద ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు అందించడం అభినంద నీయమని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలం లోని లోకుమూడి దత్తా ఆశ్రమంలో వాకర్స్ అసోసి యేషన్, దత్తాశ్రమం సంయుక్త ఆధ్వ ర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. విజయవాడ కానూరుకు

చెందిన టాప్ స్టార్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ దత్తా ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటుగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఇటీవల పేదలకు వైద్యం భారంగా మారుతోందని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు వారికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు,దత్త ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ గురజాడ ఉదయ శంకర్, నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు, కొల్లి బాబి, తోట లక్ష్మి, పలువురు ఆశ్రమ కమిటీ సభ్యులు ఇంటర్నేషనల్ వాకర్స్ మెంబర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భౌతికకాయానికి బండారు నివాళి

విశాలాంధ్ర - మొగల్తూరు: మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కడలి నాగేశ్వరరావు ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మృతి తీరనిలోటని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కాళీపట్నం వెస్ట్ గ్రామంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు భౌతికాయానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తూర్పుతాళ్ళు మంచినీటి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్

విశాలాంధ్ర-నర్సాపురం: మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామం, కరింశెట్టి పాలెంలోని మంచినీటి కుళాయి చెరువును నర్సా పురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ సోమ వారం పరిశీలించారు. ఇటీ వల గ్రామస్తుల నుండి మంచినీటి సరఫరాపై, ప్రజలు

తమ గోడును ఎమ్మెల్యే నాయకర్ వద్ద వినిపించడంతో సోమవారం ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే నాయకర్ కుళాయి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న ప్రజలు, మంచినీటి చెరువులో వాటర్ లెవెల్ సరిగా లేకపోవడంతో ఉప్పునీరు వస్తుందని, చెరువు పూడిక తీయా లని, మంచినీటి సరఫరా సరిగా ఉండటంలేదంటూ, అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, నర్సాపురం నియోజకవర్గంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో గ్రామంలో మంచినీటి సరఫరాను మెరుగు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్. జె.ఇ. టి.లోకేష్, నర్సాపురం మండలం జెడ్పీటీసీ బొక్క రాధా కృష్ణ, తూర్పు తాళ్ళు గ్రామ సర్పంచ్ కడలి పద్మారావు, వేములదీవి పడమర సర్పంచ్ ఒడుగు ఏసుబాబు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పాలకోడేరు తహసీల్దారుగా భారతి విజయలక్ష్మి

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండల తహసిల్దారుగా నడుంపల్లి భారతి విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈమె సార్వత్రిక ఎన్నికల బదిలీలో భాగంగా కృష్ణాజిల్లా ఘంటసాల తహసీల్దారుగా పనిచేసి సార్వత్రిక ఎన్నికల అనంతరం సాధారణ

బదిలిలో భాగంగా పాలకోడేరు తహసీల్దార్ గా బాధ్యత స్వీకరించారు. నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, వివిధ గ్రామ రెవిన్యూ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-మండవల్లి: తల్లిపాల ప్రాముఖ్యత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకట నాగలక్ష్మి అన్నారు. సోమ వారం మండలంలోని కొవ్వాడ లంక, మణుగులూరు అంగన్ వాడి కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్స వాల

అనంతరం మిషన్‌శక్తి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లులకు, గర్భవతులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి. సాయిదుర్గా, ఎఎన్ఏం నాగేశ్వరీ,అంగన్వాడి కార్యకర్తలు రజిని, ప్రభావతి,రాణి,ఏం ఎస్కే సంగీత వాణి , వెల్ఫేర్ అసిస్టెంట్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పంచ హారతులకు ముస్తాబైన క్షీరా రాముడు

విశాలాంధ్ర - పాలకొల్లు : పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం సాయంత్రం పంచ హారతులు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ ' పంచ హారతులు' కార్యక్రమానికి క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని రకరకాల పూలతో, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, సూపరిండెంట్ స్వామి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మూరులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో నియోజక వర్గ పరిధిలోని కొమ్మూరు గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. గ్రామంతో పాటు సమీప గ్రామాల్లోని ప్రజలుకు

ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన కుటుంబాలు అభివృద్ధిలోనూ, చదువులోనూ వెనకబడి పోయినట్లు తెలిపారు. ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధి, విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సమాజంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు అనేక రూపాలలో దాడులకు, వేధింపులకు గురి కావడం చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

పెనుమంట్ర తహసీల్దారుగా రవికుమార్

విశాలాంధ్ర- పెనుమంట్ర: పెనుమంట్ర మండలం నూతన తహసీల్దారుగా వై. రవికుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన భీమవరం ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలంలో బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సాధారణ

బదిలీల్లో భాగంగా బంటుమిల్లి మండలం నుండి పెనుమంట్ర మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లా డుతూ రెవెన్యూ పరమైన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలందిస్తానన్నారు. తొలుత కార్యాలయ, గ్రామస్థాయి ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

సూక్ష్మ, సేద్య పరికరాలు ప్రభుత్వ రాయితీపై పొందేందుకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో సూక్ష్మ సేద్య పథకములో బిందు, తుంపర సేద్య పరికరములు ప్రభుత్వ రాయితీ పై రైతులకు అందించడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు,భూమి యాజమాన్య పత్రము జత చేసి సంబంధిత మండల ఉద్యాన అధికారి/గ్రామ వ్యవసాయ సహాయకుడు/ గ్రామ సెరీకల్చర్ సహాయకుడు/ సూక్ష్మ నీటి పారుదల ప్రాంత అధికారులతో లేక సంబంధిత గ్రామ రైతు

సేవా కేంద్రము (ఆర్.ఎస్.టి) లేదా జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసు, ఏలూరు కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా నమోదు ప్రక్రియ చేసుకోవచ్చన్నారు. జిల్లాలో 15 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు. 3 ఎకరాలలోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం , 5 ఎకరాల నుండి 12. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు 30 శాతం రాయితీపై అందించనున్నామన్నారు. స్ప్రింక్లర్లు చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం, పెద్ద రైతులకు 45 శాతం రాయితీతో ఇస్తామన్నారు.

సెప్టెంబర్ 1నుంచి పశుగణన

విశాలాంధ్ర- ఏలూరు: ఏలూరు జిల్లాలో సెప్టెంబర్ 1 వ తేదీ నుండి డిసెంబర్ 21 వతేదీ వరకు పశు గణన నిర్వహించ నున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్

ఛాంబర్‌లో సోమవారం పశుగణన గోడపత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పశుగణన ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి. నెహ్రూ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని గేదెలు, ఆవులు, గొర్రెలు,మేకలు, కుక్కలు వంటి జీవాలను లెక్కించడం జరుగుతుందన్నారు. వాటి వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరచడం జరుగుతుందని, 417 మంది ఎన్యూమరేటర్లు, 67 మంది సూపెర్వైజర్లు పశుగణన చేస్తారన్నారు. వీరికి ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ టి. గోవిందరాజులు, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి.ఎస్.వి. లక్ష్మీనారాయణ, డాక్టర్ హర్ష, డాక్టర్ జాహ్నవి ప్రభృతులు పాల్గొన్నారు.

388 మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక చింతలపాటి సుబ్బాయమ్మ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో సోమవారం జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం సందర్భంగా కంటి అధికారి ఐ. శ్రీనివాస్ విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించారు. మూడు రోజులపాటు

388 విద్యార్థినిలకు పరీక్ష చేయగా 75 మంది విద్యార్థినిలకు కంటి సమస్యలు ఉన్నట్లు తెలియజేశారు. వారి అందరికీ కూడా ప్రభుత్వము నుండి కళ్ళజోళ్ళు ఉచితంగా ఇస్తారని తెలిపారు. హెచ్ఎం బాల భాస్కర రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ప్రభుత్వము ఇచ్చిన అవకాశం సద్వినియోగము చేసి కొని కళ్ళజోళ్ళు పడినవారు తప్పనిసరిగా కళ్ళజోలు పెట్టుకుని కంటి సమస్యల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రతి గురువారము ఇచ్చు ఐరన్ బిల్లలను తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. నున్నా పాప ఎం ప్రేమ లీల హెల్త్ అసిస్టెంట్ , ఎ కృష్ణ యం నల్లయ్య, ఆశా కార్యకర్తలు లక్ష్మి పాల్గొన్నారు.

కామవరపుకోట తహసీల్దారుగా ఎలీషా

విశాలాంధ్ర-కామవరపుకోట : ఏలూరు జిల్లా కామవరపు కోట మండల తహసీల్దారుగా ఎలీషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధుల్లో భాగంగా కోనసీమ జిల్లా కొత్తపేట తహసీల్దార్ గా పనిచేసిన ఎలీషా గతంలో ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, జీలుగుమిల్లి, పెదవేగి మండలాల్లో తహసిల్దారుగా పనిచేశారు. ప్రజలకు అందు బాటులో ఉండి రెవెన్యూ సమస్యలకు సకాలంలో పరిష్కారం చేయటానికి కృషి చేస్తానని ఎలీషా అన్నారు.

మొగల్తూరు తహసీల్దారుగా విద్యాపతి

విశాలాంధ్ర- మొగల్తూరు: మొగల్తూరు మండల తహసిల్దార్ గా చంద్రమార్గ విద్యాపతి బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లాలో పనిచేస్తున్న ఆయనను ప్రభుత్వం బదిలీల్లో భాగంగా మొగల్తూరు బదిలీ చేయగా ఆయన సోమవారం మొగల్తూరు తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విద్యాపతి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలోని ప్రజలకు సేవ చేస్తానన్నారు.

అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే బడేటి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ వైద్య సేవలందించే స్థాయికి ఏలూరులోని జిల్లా ప్రభుత్వాసు పత్రి సేవలు విస్తృత పరచాలన్నదే తన ఆకాంక్ష అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంతో

విజయవాడ పీవీఆర్ కార్డియాక్, మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏలూరులోని జిల్లా సర్వజన ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత గుండె వ్యాధుల నిర్ధారణ, చికిత్సా వైద్య శిబిరాన్ని పలువురు వైద్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం తాను కూడా బీపీ పరీక్ష చేయించుకున్న ఎమ్మెల్యే హృద్రోగులకు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంతో ఇటువంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించే గురుతరమైన బాధ్యత వైద్యులపైనే ఉందన్న ఎమ్మెల్యే బడేటి చంటి ఆ దిశగా జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పీవీఆర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి వెంకట రామ చౌదరి మాట్లాడుతూ ఎంతో మంది గుండె వ్యాధులపై అవగాహన లేకపోవడం వల్లనే మృత్యువాత పడుతున్నారన్నారు. ముఖ్యంగా పేదవర్గాలకు అత్యాధునిక వైద్యం చేరువ చేసేందుకు తీసుకున్న నిర్ణయంతోనే ప్రభుత్వాసుపత్రిలో కూడా తాము సేవలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ జీ.పాల్ సతీష్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సిహెచ్. సుధాకర్, ఆర్ఎంవో డాక్టర్ దుర్గా కుమార్, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.మల్లిఖార్జున రాజు, డాక్టర్ శ్రీనివాస్, పీవీఆర్ హాస్పిటల్స్‌కు చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ వినయ్, డాక్టర్ పువ్వాడ రామకృష్ణ, డాక్టర్ సమీరా, డాక్టర్ వరుణ్, మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు పూజారి నిరంజన్, దాకారపు రాజేశ్వరరావు, నాయుడు సోము, మారం అను, కొట్టు మనోజ్, కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటిని పీవీఆర్ హాస్పిటల్స్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

అజోల్లా పెంపకంపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - జగ్గంపేట : జిల్లా ప్రకృతి వ్యవసాయం, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం గొల్లలగుంట, కాండ్రేగుల గ్రామాల్లోని రైతులకు, మహిళలకు అజోల్లా పెంపకంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిఎన్ఎఫ్ పడాల రాజేష్ పాల్గొని ప్రకృతి వ్యవసాయ రైతులు అజోల్లాను నత్రజనికి ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నారని, అజోల్ల వలన వరిలో కలుపు ఉధృతి తగ్గుతుందని వివరించారు. అజోల్లా బెడ్‌ను 12 అడుగుల పొడవు 6 అడుగుల వెడల్పు వైశాల్యంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. దానిలో 300 జిఎస్ఎం షీట్ వేసుకుని ఒక అంగుళం ఎత్తు మట్టి మరియు 5 కేజీల ఆవు పేడ, నాలుగు అంగుళాల హైట్ నీరుతో నింపుకొని అజోల్లా యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు దానిని జాగ్రత్తగా కాపాడుతూ ఉండాలన్నారు. అది 10 నుంచి 15 రోజులలో పెరుగుతుందని, అప్పుడు రోజుకు ఒక కేజీ చొప్పున అజోల్లా తీసుకుని శుభ్రంగా కడిగి పశువులకు దానాలో కలిపి పెట్టడంతో క్రమంగా పాలు, పాలలో వెన్న శాతం పెరుగుతుందన్నారు. అలాగే అజోల్లాను కోళ్లకు పెట్టుకోవడం వలన కోళ్ల సైజు, గుడ్ల సైజు పెరుగుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బర్రె నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు పంటలు, పశువుల విషయంలో ఏ విధమైన సమస్య ఉన్న రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800కి ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు సమాచారం ఇవ్వవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిహెచ్ కృష్ణవేణి, రాఘవ, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది రమేష్ బాబు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరకులు పంపిణీ

విశాలాంధ్ర - పెదపూడి, అనపర్తి : రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవాసంస్థ (అనపర్తి) ఆధ్వర్యంలో పేదలు, వికలాంగులు, వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సోమవారం దుబాయ్‌లో నివాసం ఉంటున్న జి దొంతమూరుకు చెందిన నాగదేవి వీర వెంకట సత్యనారాయణ దంపతుల కుమారుడు తోరాటి రీయాన్స్ వీర వైభవ్ రెండవ జన్మదినోత్సవం సందర్భంగా రైజింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బియ్యం, నిత్యవసర సరుకులు, బిస్కెట్లు, భవిత సెంటర్లోని దివ్యాంగ పిల్లలకు పాలు, పెరుగు, మట్టి బొమ్మలు అమ్ముకునే పేదలకు ఇతర నిత్యావసర, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ యువజన సంఘం అధ్యక్షులు తాడి చంద్ర శేఖర్ రెడ్డి, నల్లమిల్లి ఆదిరెడ్డి, నల్లమిల్లి వినురెడ్డి, చావలి శ్రీనివాస్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ్యశ్రీకి ట్రిపుల్ ఐటీలో సీటు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థిని పోతులూరు గ్రామానికి చెందిన శెట్టి నవ్యశ్రీ పదవ తరగతిలో 600 మార్కులు గాను 590 మార్కులు సాధించి ప్రత్తిపాడు నియోజకవర్గంలోనే అత్యున్నత ర్యాంక్ సాధించి ఇప్పుడు ఒంగోలులో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు విలేకరులకు తెలియజేశారు. అనంతరం నవ్యశ్రీని శ్రీ భారతి విద్యానికేతన్ ఉపాధ్యాయులు, విద్యాసంస్థల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా విద్య సంస్థల అధినేత సుంకర వీరబాబు మాట్లాడుతూ 2023-24వ విద్యా సంవత్సరంలో మా విద్య సంస్థ ప్రత్తిపాడు నియోజకవర్గంలోనే విజయం సాధించిందని తెలియజేశారు. పదవ తరగతిలో 600 మార్కులకి గాను 590 మార్కులు సాధించడంతో పాటు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించామని మీడియాకి తెలియజేశారు. జవహర్ నవోదయ విద్యాలయ ఉచిత ప్రవేశానికి 15 మందికి కోచింగ్ ఇవ్వగా ఏడు సీట్లు కైవసం చేసుకున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్లో అమరాది శ్రావ్య 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అలాగే నేడు పదవ తరగతి విద్యార్థిని శెట్టి నవ్యశ్రీ ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని తెలిపారు.

రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - గొల్లప్రోలు : రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు అన్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ అనురాధ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. మనం ఆరోగ్యంగా ఉండాలని, ఇతరులకు రక్తదానం చేస్తామనే ధైర్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పదని, 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు ఉన్న వ్యక్తులు అందరూ రక్తదానం చేయవచ్చని సూచించారు. ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ మూడునెలలకోసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ శిబిరంలో 94మంది విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీటెక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డిప్లొమా ప్రిన్సిపల్ వైవిఎన్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎమ్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - రాజోలు : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం అంటూ రాజోలు నియోజకవర్గ మాల నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. సోమవారం రాజోలు పట్టణంలోని బాబాసాహెబ్ అంబేడ్కర్ సామాజిక భవనంలో రాజోలు, మామిడికుదురు, సఖినేటిపల్లి, మల్కీపురం మండలాలకు చెందిన మాలల సమావేశం దళిత నాయకులు బత్తుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో మాలమహానాడు సీనియర్ నాయకులు నల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ వర్గీకరణకు అడ్డుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం మాలమహానాడు నాయకులు రాజోలు మండల జేఏసీ కమిటీని ప్రకటించారు. రాజోలు మండల జేఏసీ అధ్యక్షులుగా మట్టా సురేష్, ప్రధాన కార్యదర్శిగా లిఖితపూడి బుజ్జి, కోశాధికారిగా చింతా మధుకుమార్, ఉపాధ్యక్షుడిగా మందపాటి రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పోతుమూడి రవి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నోకోబడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు జగడం సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది జలెం భాస్కరరావు, చింతా రాజబాబు, తోటే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్డును పరిశీలించిన తుమ్మలపల్లి

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో హైవేని ఆనుకొని ఎన్‌టి రాజాపురం వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినందున గ్రామస్తుల పిలుపుమేరకు మల్లేపల్లి గ్రామం లో ఉన్నటువంటి రోడ్డును సందర్శించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి అలానే ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి తొందర్లోనే కొత్త రోడ్డు శాంక్షన్ అయ్యేలా చేస్తానని రమేష్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి సింగలూరి రామ్ దీపు, పితాని వీరబాబు, బత్తుల వెంకట రమణ, హరీష్, బలిరెడ్డి గణేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మండలం ఎర్నగూడెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన అడపాక రాము మహాలక్ష్మి బాధిత కుటుంబాలకు సామాజిక విశ్లేషకులు మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు 3 వేల రూపాయలు నగదు సాయం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయం అందించడం వల్ల వారికి మనోధైర్యం ఉంటుందని ఆయన అన్నారు అలాగే కేరళలోని వయనాడ్ ప్రకృతి విధ్వంసం లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి తాను విరాళమందించినట్లు సుంకవల్లి సత్తిరాజు పేర్కొన్నారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - అనపర్తి : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సోమవారం పలు కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనపర్తిలో ఇటీవల మృతి చెందిన తేతల అప్పారెడ్డి, రామవరంలో కొవ్వూరి నారాయణరెడ్డి, కొవ్వూరి గౌరమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సత్తి పరామర్శించి సానుభూతి తెలిపారు. బిక్కవోలు మండలం ఆరికరేవులలో ఇటీవల మృతి చెందిన లక్ష్మీ ప్రసన్న, రంగంపేట మండలం నల్లమిల్లిలో పామర్తి అన్నవరం, ఎస్టి రాజాపురం లో పంపన సాయి, నల్లమూల సత్యనారాయణ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

సిఆర్పిల రాష్ట్ర అధ్యక్షుడిగా ఎలిపే రాంజీ ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఆంధ్రప్రదేశ్ సిఆర్పిడబ్ల్యుఏ నూతన అధ్యక్షుడిగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడుకు చెందిన ఎలిపే రాంజీ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. విజయవాడ జాక అండ్ జిల్ రైల్వే స్కూల్లో జరిగిన ఏపీ సిఆర్పిడబ్ల్యుఏ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎలిపే రాంజీ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డి నాగేశ్వరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే 26 జిల్లాల నుండి ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ కోశాధికారి మరియు, మెంబర్లుగా ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సిఆర్పి నాయకులు మాట్లాడుతూ సిఆర్పి వ్యవస్థ ఏర్పడి నేటికీ 13 సంవత్సరాలు పూర్తయిందని గత ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదని కాంట్రాక్టు విధానం కొనసాగించి జీతభత్యాలు పెంచకుండ ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యోగ భద్రత కల్పించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 3546 సీఆర్పీలు పనిచేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన రాంజీ ప్రసాద్‌ను ప్రత్తిపాడు ఎంఈఓలు రాజబాబు, అచ్చిరాజు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీను, స్థానిక సిఆర్పిలు గంగారావు, భాషా, మల్లేష్, కంప్యూటర్ ఆపరేటర్ గల్లా శ్రీను, యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు, క్రాఫ్ట్ ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది అభినందించారు.

తల్లి పాలతోనే రోగ నిరోధక శక్తి

విశాలాంధ్ర - ఆలమూరు : తల్లి పాలతోనే శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, వారు ఆరోగ్యంగా ఎదుగుతారని ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ కట్టా శ్రీనివాస్, మండల తెలుగు రైతు అధ్యక్షులు గొడవర్తి దుర్గాప్రసాద్(బాబి) అన్నారు. వారి నేతృత్వంలో ఐసిడిఎస్ సిడిపిఓ పి శారద ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ముందుగా మహిళలకు తల్లి పాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి, ఆశ వర్కర్లు మాట్లాడుతూ మహిళలు ప్రసవం అయిన గంటలోనే వచ్చే ముర్రుపాలను శిశువులకు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. ప్రతీ తల్లి శిశువు పుట్టిన ఆరు నెలల వరకు తప్పనిసరిగా పాలు ఇవ్వాలన్నారు. అనంతరం గర్భిణీ, బాలింతలకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి సత్యనారాయణ, దొమ్మేటి వెంకన్న, వీరి సందీప్, పలువురు చంటి బిడ్డ తల్లులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర - కరప : కరప మండలం నడకుదురు గ్రామంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ దంపతులకు ఆత్మీయ సన్మానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంతం నానాజీ దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నానాజీ మాట్లాడుతూ కాకినాడ రూరల్‌లో ప్రజలు అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించారని నాకు ఎంతో బాధ్యత అప్పగించారని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వాళ్ల సమస్యలను పరిష్కరిస్తానని నానాజీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కటకంశెట్టి వెంకట ప్రభాకర్ పాల్గొన్నారు. నడకుదురు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ గుల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యాసలపు దుర్గాప్రసాద్, రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచర్రావు, చీపురుపల్లి జయేంద్రబాబు, నాని బాబు, జనసైన పార్టీ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హైందవ ఆలయాల అభివృద్ధికి గోశాలలు ఏర్పాటు

విశాలాంధ్ర - పెరవలి : హైందవ ఆలయాల వద్ద గోశాలల యేర్పాటు చేయడం మంచి పరిణామమని రాష్ట్ర గోసేవా ప్రముఖులు ఓలేటి నారాయణ కుమార్ అన్నారు. సోమవారం మండలంలో గల ఉసులమర్రు గ్రామం సమీపంలో వినాయక సుబ్రమణ్య స్వామి ఆలయాల ప్రాంగణంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దతిరుపతి దేవస్థానం ఆదర్శంగా హైదవ ఆలయాల వద్ద గోశాల యాగశాలను యేర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో విశ్వ హిందుపరిషత్ ఆధ్వర్యంలో గోశాలలను దాతల సహకారంతో పలు చోట్ల యేర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఉసులమర్రు గ్రామం సమీపంలో వినాయక సుబ్రమణ్య స్వామి ఆలయాల సమీపంలో గోశాల యాగశాల కొరకు నిడదవోలు నరసాపురం కాల్వ సమీపంలో స్థానికులు రామ్మదుగుల సూర్యనారాయణ ఆర్థిక సహకారంతో యేర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈగోశాల వలన రాబోయే రోజులలో కాలువ పనులకు అవసరమైనప్పుడు అధికారులకు సహకరిస్తామని ఆయన తెలిపారు. ఇక్కడ సుమారు 30 సంవత్సరాలుగా ఆలయాలలో నిత్యం పూజలు జరుగుతుంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ యస్ యస్ కార్యకర్తలు అచ్చుతారామయ్య వీర్రాజు రాజేశ్వరావు పాల్గొన్నారు.

కుక్కల దాడుల నుంచి ప్రజల ప్రాణాలు కాపాడండి

రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి

విశాలాంధ్ర - కొత్తపేట : నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నియోజకవర్గ పరిధితొ పాటు, పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా గ్రామాల్లో కుక్కలను బందించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాల పాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువుల పైకి కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. నియోజకవర్గ అన్ని గ్రామాల్లో దాదాపుగా ప్రతీ గ్రామంలో సుమారు వెయ్యి వరకు కుక్కలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ఉంది. కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపో వడంతో కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నాయి పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని కుక్కలకు భయంకరమైన వైరస్ సోకు తుంది. దానివల్ల మనుషులు తినే వంట పాత్రలను కుక్కలు తాకడం వల్ల ప్రజలకు ఆ వైరస్ సోకే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా అధికారులు పట్టించుకోకపోవడంతో వాటి బెడద తీవ్రమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకు దీనికి సంబంధించిన అధికారులు ఈ కుక్కలను అడవి ప్రాంతాలకు తరలించడం లేదా కుక్కలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి మనుషులకి కుక్కల నుంచి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కొత్తపేట నియోజకవర్గ రెవెన్యూ డివిజన్ అధికారి సత్యనారాయణకు నియో జకవర్గ నియోజకవర్గ బహుజన్ సమాజ పార్టీ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాండ్రేగుల గంగరాజు, నియోజవర్గం వైస్ ప్రెసిడెం ట్ నెల్లి మహేష్, కొత్తపేట మండల వైస్ ప్రెసిడెంట్ విజ్జేశ్వరపు ముసింద్ర పాల్గొన్నారు.

సినిమా చెట్టు కూలింది..

విశాలాంధ్ర - కొవ్వూరు : ఒక గ్రామానికి పేరు రావాలంటే ఆ గ్రామంలోని వ్యక్తులు ఏదో ఒక ఘన కార్యమైన చేసి ఉండాలి లేదా మంచి ఉద్యో గమైనా రాజకీయంగా గాని చేస్తూ ఉండాలి కానీ మనిషి ద్వారా గ్రామానికి గుర్తింపు రాకపోయినా ఓ చెట్టు ద్వారా ఆ గ్రామం పేరు రాష్ట్రమంతా మారుమ్రోగుతుంది. అదే సినిమా చెట్టు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామంలో సుమారు 150 సంవత్స రాలు వయసున్న సినిమా చెట్టు నేల కూలింది. ఎన్నో సినిమాలకు హాట్స్పాట్‌గా ఉన్న ఆ చెట్టు నేలకూ లనుతో ఇటు సినిమా పరిశ్రమలోనూ, ఆ గ్రామం లోని గ్రామస్తు లను ఆవేదన నెలకొంది. ఈ చెట్టు వద్ద శంకరా భరణం సినిమా తీయడం మంచి పేరు రావడం జరిగింది. గ్రామంలోని గోదావరి గట్టు లోపల 150 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రవీస చెట్టును నాటడం జరిగింది. చెట్టు పెరిగి పెద్దదవడం గోదావరికి అభి ముఖంగా ఉండ దంతో ఈ చెట్టు వద్ద వందలాది సినిమాలు తీశారు. దర్శకులు. ఈ చెట్టు దగ్గర షూటింగ్ చేస్తే సినిమా హిట్టే అనే విశ్వాసం సినీ పరిశ్రమలో ఉంది..

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో సినిమా వాళ్లకు సెంటిమెంట్‌గా మారిన సినిమా చెట్టు అకస్మాత్తుగా కూలిపోయింది. సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా చెట్టు కూలిపోయింది. ఓ పక్క పోటు మీద ఉన్న గోదావరి, ఓపక్క వర్షాలతో ఈ చెట్టు కూలిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సినిమా వాళ్లకు అత్యంత సెంటిమెంట్ గా మారిన ఈ చెట్టును కాపాడుకోలేకపోవటం దురదృష్టకరమని గ్రామస్తులు చెప్తున్నారు. పాలకులకు ఎన్నిసార్లు ఈ చెట్టు గురించి చెప్పిన పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1975లో రిలీజ్ అయిన పాడిపంటలు సినిమా నుండి ఈ చెట్టు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ తర్వాత వచ్చిన మూగమనసులు గోదారి గట్టుంది గట్టుమీద చెట్టు ఉంది పాటంతా కూడా ఈ చెట్టు చుట్టూ చిత్రీకరించారు. ఈ మధ్య వచ్చిన రంగస్థలం కూడా చెట్టు వద్ద షూటింగ్ జరుపుకుంది. పద్మవ్యూహం, త్రిశూలం, సీతారామయ్యగారి మనవరాలు ఇటీవల వచ్చిన రంగస్థలంతో పాటుగా సినీ దర్శకుడు వంశీ తన ప్రతి సినిమాలో చెట్టుకు సంబంధించిన షార్ట్ ఒకటైన ఉంటుంది. సినిమా దర్శకులు వంశీ, కే విశ్వనాథ్, జంధ్యాల, బాపు, కి రాఘవేంద్రరావు లు ఈ చెట్టుకు సంబంధించి ఒక్క షాట్ అయినా తమ సినిమాల్లో ఖచ్చితంగా పెట్టుకోవాల్సిందే. వంశీ అయితే తన మిత్రులతో ఈ చెట్టు కింద భోజనం చేసేవారు. దాదాపు 300 సినిమాలు ఆ చెట్టు పరిసర ప్రాంతాల్లో షూటింగులు జరుపుకున్నాయి. కుమారదేవం గ్రామానికి ఎంతో గుర్తింపు తెచ్చిన ఈ చెట్టు ఒక్కసారిగా కూలిపోవడం పట్ల ప్రకృతి ప్రేమికులు ఎంతో ఆవేదన చెందుతున్నారు.

సామాజిక తనిఖీ సమావేశం

విశాలాంధ్ర - కరప : కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023-24 సంబంధించి జరి గిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించామని ఎంపీడీవో అప్పారావు తెలిపారు. ఈ సామాజిక తనిఖీ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఏపిఓ రమణ కుమార్, కంప్యూటర్ సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్ జిల్లా పిడి, సామాజిక తనిఖీల్లో పాల్గొని వివిధ పనులకు సంబంధించిన నిధులను పరిశీలించారు.

అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలికకు రూ.52 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మామిడికుదురు : అప్పనపల్లి గ్రామంలోని అరుంధతి పేటకు చెందిన 13 ఏళ్ల బాలిక ఆకుమర్తి జ్యోతి అరుదైన వ్యాధితో బాధపడుతుంది. వైద్య ఖర్చులకు దాతలు మంగళవారం రూ.52 వేలు సహాయం అందించారు. స్థానిక జడ్పీహెచ్ స్కూల్‌కు చెందిన 1999-2000 బ్యాచ్ చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు రూ.50 వేలు, హెచ్ఎం సూర్య ప్రకాశరావు రూ.2 వేలు సహాయం అందించారు. తమతో చదువుకున్న బాలిక తండ్రి ఆకుమర్తి నాగేంద్రప్రసాద్ పరిస్థితిని అర్థం చేసుకుని సహాయం అందజేశామని వారు చెప్పారు.

ఉపాధ్యాయుడు సత్యనారాయణకు పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది అత్యంత కీలకమైన బాధ్యతని, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రత్యేకమైనదని మండల యూటీఎఫ్ అధ్యక్షులు చంటిబాబు పేర్కొన్నారు. శంఖవరం మండలం టి అగ్రహారం హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయునిగా సేవలందించి పదవి విరమణ చేసిన కర్నిడి సత్యనారాయణ సన్మాన మహెూత్సవ కార్యక్రమం కత్తిపూడి కెసిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ యువతను మంచి బావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజ శ్రేయసుకు పాటు పడేలా చేయగల సత్తా ఉపాధ్యాయుడికి మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా నిష్ణాతులైన, బాధ్యత కలిగిన మంచి ఉపాధ్యాయులకు ఆదరణ ఎప్పుడు విశేషంగా ఉంటుందన్నారు. ప్రత్తిపాడు మండలం శాంతి ఆశ్రమం, చింతలూరు, శంకవరం మండలాల్లో సుమారు 40 సంవత్సరాలు విద్యాశాఖలో ఉపాధ్యాయినిగా పనిచేసే అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దరని పేర్కొన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తోట సీతారామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, ఇతరులకు ఆదర్శప్రాయమైన వృత్తిని, ఉపాధ్యాయుల మేధాశక్తిని విద్యార్థులకు బోధించి, విద్యార్థులకు క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలకు, ఎదగడానికి ఉపాధ్యాయుడు దోహదపడతాడని తెలియజేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ కూడా ఖరారు అవుతుందని, దానికి చింతించవలసిన అవసరం లేదన్నారు. శేష జీవితం ఆరోగ్యవంతంగా సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. విద్యను అభ్యసించిన పలువురు విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు సత్యనారాయణ కుమారి దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి రాంబాబు, రమణ మూర్తి, అప్పారావు, పులి రమణ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లరేవు సీహెచ్‌సి (హాస్పిటల్) అభివృద్ధి కమిటీ నియామకం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలంలోని సిహెచ్‌సి హాస్పిటల్ నూతన అభివృద్ధి కమిటీ ఏర్పాటును సోమవారం ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు సమక్షంలో ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, డైరెక్టర్స్‌గా రోళ్ళ చక్రవర్తి,(ఓసీ కాపు), వాకపల్లి సరోజ చిరంజీవి, (ఎస్సీమాల), అత్తిలి బాబూరావు, (బీసీ శెట్టి బలిజ)లు నియామకం, మండలంలో ఉన్న అత్యధిక సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించారు. ఎమ్‌పీ అమలాపురం, గ్రామ కార్యదర్శి, మండల అభివృద్ధి అధికారి(వీజూఎశీ) తాళ్ళరేవు, హాస్పిటల్ సూపరింటెండెంట్‌లు ఈ కార్యవర్గంలో ఉంటారూ ఎన్నికైన సభ్యులను దుశాలువాలు, పూలమాలలతో పలువురు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దారి దోపిడీ కేసులో ఇద్దరు నిందితులకు జైలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండల పరిధిలోని 216 (ఏ)నెంబర్ గల జాతీయ రహదారి పై దారి దోపిడి చేసిన ఇద్దరు ముద్దాయిలకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటుగా 10వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందని స్థానిక ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తణుకు మండలం సంజీవ గాంధీ నగర్‌కు చెందిన గుబ్బల మోషే, రాజమహేంద్రవరంకు చెందిన పొడుగు శివ అనువార్లు గత సంవత్సరం అక్టోబర్ నెల 30వ తేదీన దారి దోపిడీలకు పాల్పడిన సందర్భంగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ద్విచక్ర వాహనంతో పాటు డబ్బులు, మారనాయుధాలను స్వాధీనం చేసుకుని అప్పట్లో వారిపై కేసు నమోదు చేసి స్థానిక కోర్టులో హాజరుపరచామన్నారు. అయితే సోమవారం వాదనలు విన్న పిమ్మట న్యాయమూర్తి ఐ ప్రవీణ్ కుమార్ మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటుగా పది వేల రూపాయల జరిమానా విధించారన్నారు. ఈ కేసులో వాదనలు వి శ్రీరాములు వినిపించగా కోర్ట్ కానిస్టేబుల్ జి ప్రభాకర్ అందుకు సహకరించారన్నారు.

కస్తూర్బా ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో సోమవారం రామకృష్ణ మిషన్, వేమగిరి పరమహంస యోగానంద కంటి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వ హించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సత్యం రమేష్ బాబు వైద్య పరీ క్షలు నిర్వహించారు. దీనిలో 65 మందికి రక్తం, నీరుడు, థైరాయిడ్ వంటి పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే 12 మందికి క్యాట్ రెట్ ఆపరేషన్ నిమిత్తం ఆసుపత్రుల కు పంపిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు రమేష్ బాబు, సత్తిబాబు, సుధాకర్, అచ్చరావు, ఆశ్రమ ప్రతినిధి సుశీల, పాల్గొన్నారు.

రైతులు క్రాఫ్ బుకింగ్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని పేరవరం గ్రామం లో పంట నమోదు గ్రామసభా కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ గ్రామ రైతులకు రైతులు పండిం చిన పంటలను వారు అమ్ముకునేందుకు ప్రభుత్వం వారికి క్రాప్ బుకింగ్ చేస్తుం దని, రైతులు పండించిన ప్రతి పంటకు ఈ క్రాపింగ్ చేసుకునేందుకు వ్యవసాయ శాఖ ఏలేశ్వరం మండల, గ్రామస్థాయిలోని కసరత్తు ప్రారంభించిందని అన్నారు. ఈ క్రాప్ బుకింగ్ రైతులు తమ దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చని, వ్యవసాయ శాఖకు సంబంధించిన ఏ పథకం అమలు చేయాలన్న ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా ఉంటుందని ప్రభుత్వం కూడా పంటలు పండించే ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని అన్నారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోకపోతే వారికి ఇన్సూరెన్స్ వర్తింప చేసే అవకాశం లేదని ప్రభుత్వం నియమించిన గ్రామ వ్యవ సాయ సహాయకులు వద్దకు రైతుల పంట వద్దకు వెళ్లి ఫోటోలు తీసి ఈ క్రాప్ నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి సూర్య ప్రకాష్, కర్రి సుబ్బారావు, బర్ల అర్జున్, సత్యనారాయణ, చెరకు శ్రీనివాస్, సూర్య ప్రకాష్, సెక్రెటరీ మంజుల భార్గవి, కే.సింహాద్రి, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.